
# చింతచచ్చినా....



అన్నవరం దేవేందర్

జై...

'ఉన్నావయ్యా!...

'గే ఎంకడచ్చిండు సూడు'... సప్పుడు లేదు సరి లేదు... లోపలేం జేత్తండే బాపు?'

"పెరట్లకైయితె గొడ్డలి పట్టుకపోయిండు పొయ్యిల కట్టెలు కొడుతండు గావచ్చు" అని తల్లికి సమాధానం చెప్పింది పదేల్ల సువర్ణ.

కచ్చీరింట్ల కూర్చుని బిడ్డతలకు చమురు రాస్తూ

పేండ్లున్నాయని ఈర్పెనతో దువ్వుతుంది వజ్రమ్మ. దువుడు కూడా అయిపోయింది వెంట్రుకలకు శిఖవేస్తే "బుజ్జీ మస్కట్ ఎంకటయ్య వచ్చిండు బాపును రమ్మను పో' అంటూ బిడ్డను పెరట్లోకి పంపింది. అప్పటికే వేపపుల్ల నోట్లో వేసికొని పండ్లు తోముకుంటు వాకిట్లో బర్రెను కట్టేసే దగ్గర నిలబడి ఉన్నాడు మస్కట్ ఎంకటయ్య. ఆయన పేరు బత్తిని పెద్ద వెంకటయ్య గానీ ఆ ఊరి నుంచి అందరికంటె ముందు ఆయనే మస్కట్ వెళ్ళాడని పేరు మస్కట్ ఎంకటయ్యగా స్థిరపడింది.

"ఏం సంగతి... ఎంకటి... ఈ యేడు ఎవుసం మాకే ఇత్తన్నవ్ కదా?" అంటూ అరుగుమీద నిలబడి వెంట్రుకలను అటు పారేస్తూ అడిగింది వజ్రమ్మ. "ఆ...మీకియ్యకపోతె ఇంకెవలికిస్త దొరసానీ... మీ దీవనార్తెతోనె ఆ పాలేరు కుంట్ల పదెకురాలు, కరెంట్ మోటర సంపాదిచ్చిన" అంటూ వెంకటయ్య వినమ్రతతో అంటున్నాడు. అనుకుంటనే "మా నర్సి... అంటూ ఎదో చెప్పబోగానే పెరట్ల దర్వాజ నుంచి చిన్న రాజిరెడ్డి ముఖానికి పట్టిన చెమటను తుడ్చుకుంటూ వస్తున్నడు. "దండం...పటేలా" అన్న వెంకటి మాటలను వినకుండానే "వారీ ఎంకా మల్ల అవుటాఫ్ పోతున్నావురా?" అంటూ అరుగు మీద కూర్చున్నడు. "అవును పటేల ఎల్లుం పున్నం ఎల్లి నంక నెల తర్వాత పోవుడు.. ఇయ్యేడు ఎవుసం కోసం పాలేరును పెట్టిపోతా. మా నర్సవ్వనే ఎవు సం చేపిస్తదట... పోయిన ఏడాది ఎక్కువ కట్టిన కరెంట్ బిల్లు మాట్లాడుదామని వచ్చిన" అంటూ కూర్చోమని చెప్పకముందే వాకిట్ల సాన్పుగోలెం పక్కన కూర్చున్నాడు ఎంకటి.

"ముందటేడు మాకే పాలుకిచ్చినట్లు ఇయ్యేడు కూడా మాకే పాలుకియ్యిర... మేమే చేస్తం" అయినా... జీతగాన్ని పెట్టుకొని ఆడిది ఒక్కతి ఎవుసంజేసి పొడుగుజేత్తాది?... నీవు పోయి గాలిమోటరెక్కి అవుటాప్‌ల పడుతవ్... అది ఎద్దంటే, ఎరువంటే, నాగలంటే ఏడికి పోతది? ... ఇయ్యాల రేపు జీతగాల్లు పనిచేస్తున్నార్!" అంటూ నొసలు చిట్లిస్తున్నాడు చిన్నరాజిరెడ్డి.

** ** **

ఆ ఊరిలో సాదుల చిన్న రాజిరెడ్డి అంటే ఒక ప్పుడు కంచెలు పెరండ్లు పొలాలు బాగా ఉన్న పటేలే. క్రమంగా తన భూమిలో పంటలు దీసి కష్టించిన తత్వంకాదు తిని తిరిగిన బాపతు. పనిచేయడం చేయించడం కూడా చేతగాక ఏడాది కింద అమ్ముకుంటూ ఖర్చులు ఎల్లదీసేవాడు. పెద్ద బిడ్డ పెండ్లికింత అమ్మిండు, ఇంకో బిడ్డకు ఇంక పదేండ్లయితే పెండ్లిచేయాలి. ఇదే ఊరిలో రాజిరెడ్డి తండ్రి బతికి ఉన్నకాలంలో మస్కట్ ఎంకటయ్య ఆయన వద్ద జీతం ఉన్నాడు. జీతంతో జీవితం స్థిరపడదనుకొని మస్కట్ దేశం పోయి సంపాదిస్తున్నాడు. కష్టపడే తత్వమున్న వెంకటయ్య రెండేండ్లకే రెండు లక్షలు సంపాదించాడు. తిరిగి వచ్చిన తర్వాత చిన్న రాజిరెడ్డి భూములు అమ్ముతుంటే, నేనే చిన్నప్పుడు పాలేరుగుండి నాగలి దున్నిన... భూములు నేనే కొంటానని ఐదు ఎకురాలు కొన్నడు. భూములన్నీ అమ్ముడుపోయి పైసలన్నీ అయిపోతున్న కాలంలో రాజిరెడ్డి పౌల్ట్రీఫారం పెట్టి కోడిపిల్లలు చచ్చిపోవడంతో అందులో చాలా నష్టపోయాడు. ఈ దశలో రాజి రెడ్డి పటేలు కుటుంబానికి తిండిగింజలకే యాతన పడే రోజులు వచ్చాయి. వ్యవసాయం చేద్దామంటే భూమిలేదు. ఇతరుల వ్యవసాయం కౌలుకు చేద్దామంటే నామోషి ఫీలింగ్. ఈ క్రమంలో మస్కట్ ఎంక

టికి అమ్మిన పొలంలోనే పాలుకు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. చేసేది మాదిగ వెంకటయ్య పొలంలోనేగాని భూస్వామ్య పటేల్ కులతత్వం పోలేదు. ఏటా పంటలు పండించి ఎంకటయ్యకు సగం తనకు సగం తీసికున్నాడు. ఈ ఏడు 'పటేలుకు పాలుకు ఇవ్వకుండా ఎవరినైనా జీతగాన్ని కుదుర్చుకుందాం' అనుకున్న క్రమంలో...

** ** **

వాకిట్ల కూర్చున్న వెంకటి పండ్ల పుల్ల నోట్లో నుండి తీసి వాకిట్ల దానితోనే గీతలు గీస్తూ "పాలు కు చేత్తే ఏమత్తన్నయి పటేలా... పిండిబత్తాలకు... కూలి కైకెల్లకు చెరిసగం పెట్టుడేనాయే... వచ్చిన వడ్లల్ల పెట్టుబడులు తీస్తే దండుగేనాయ్"... అంటూ పెదవి విరిచాడు.

"కాదురా ఎంకా? దొర్సాని నేను ఇరాం లేకుండా పొలం పని చేత్తన్నం కదరా...? ఇంక నీ పెండ్లామన్న ఇంట్లోనే ఉంది కదరా..." అని రాజిరెడ్డి ఇంకేదో చెప్పబోతుండగానే భర్త ఎంకటయ్య జాడకు నర్సమ్మ రానే వచ్చింది. "అవ్ నర్సవ్వ! ఎవుసం పాలుకెయ్యక ఇయ్యేడు జీతగాన్ని పెట్టుకుంటూరే...? అని నర్సవ్వను రాజిరెడ్డి అడిగేసరికి "నవ్వద్దే పటేలా! మేం ఇదివరకే ఇగురం చేసికున్నం... జీతగాన్ని పెట్టి పత్తి చేనేత్త" అని జవాబు ఇచ్చింది.

"లేదు పటేల పాల్లకిస్తే మాకేం ఫాయిదా లేదు... మేం జీతగాన్ని పెట్టుకొని... ట్రాక్టర్‌తో దున్ని పిచ్చుకొని ఎవుసం చేస్తం" అంటూ వెంకటయ్య రాజిరెడ్డితో వ్యవసాయం కలవదన్నట్లు తెగేసి చెప్పాడు.

"ఊర్లె అందరు చేసికుంటలేరా? రెక్కలున్నోల్లం మేం చేసికుంటం పటేలా... ఇన్నొద్దులు మేం కొన్న భూమిలోనే పాలుకు చేసింద్రు... ఇక మేం పాలేరును పెట్టకుంటం" అని భార్య భర్తలిద్దరూ రాజిరెడ్డితో అంటున్నారు. రాజిరెడ్డి భార్య వజ్రమ్మ చిన్నబోయి ఈ మాటలింటూ "సువర్ణ సద్దన్నం పోపుకేసినా తిని బడికిపో..." అంటూ ఆడుకుంటున్న అమ్మాయిని మందలిచ్చినట్లుగా అంది వజ్రమ్మ.

కచ్చీరింట్ల అరుగు మీద కూర్చున్న రాజిరెడ్డి ముఖం వల్లిపోయింది. నీ ఇష్టంరా బిడ్డ! భూమి నీది... నీ ఇష్టం గని మేము కూడా విచారించుకునేదాక ఏ ముచ్చట బయిటెయ్యకు..." అని వెంకటయ్యకు చెప్పి లోపలికి వెళ్ళిండు రాజిరెడ్డి.

** ** **

వంటింట్లో రాజిరెడ్డి నులకమంచం మీద పడుకొని ఇంటి దూలాలు చూస్తూ విచారిస్తున్నాడు. తాగుడుకు... తిరుగుతుడుకు తందనాలకు ఉన్న భూమిని మాదిగోనికి అమ్ముకుంటి ఏ పని చేస్తామన్నగాని కుదురతలేదు... కోల్లఫారం పెడితె అదీపాయె... మన భూమిల మనం చేసినట్లు ఎంకని భూమిల పాలుకు చేత్తామంటె వాడు ఇంటలేదు? అనుకుంటూ లోలోపల ఆలోచనలు రాజిరెడ్డి మెదడులో సుడిగుండంలా తిరుగుతున్నాయి.

"ఎట్లయితె గట్లయితదిగని... రా... ఇంత అన్నం తిందువు" అన్న భార్య మాట వినగానే ఈ లోకంలోకి వచ్చిండు... ఇద్దరు కల్సి అన్నం తిన్నరు. కూతురు అప్పటికే తిని పుస్తకాలు పట్టుకొని బడికిపోయింది. ఏంచేస్తాం అని ఇద్దరు ఆలోచిస్తున్నారు. "మనం వానికి భూమి రిజిస్టర్ చేసినం ఇక హద్దులు



"అయ్యో పటేలును జీతం ఉంచుకునుడేంది? మనమే ఎనకట వాల్లకు జీతం ఉన్నం... ఇప్పుడు వాల్లు మనకు ఉంటారా?..." అని నర్సమ్మ లోలోపల అనుకుంటున్నది... "పటేలును జీతం ఉంచుకుంటే వాల్ల కులపోల్లు మనల్నేమంటరో?... ఎందో... అనే బెంగతోనే నర్సమ్మ కూర్చుంది... కొంతసేపు అక్కడ నిశ్శబ్దం రాజ్యమేలింది...

కరెక్ట్‌గా పెట్టలేదు..." అని భర్త నీళ్ళగ్లాసు తీసికుంటూ భార్యతో అన్నాడు. "మల్లీ మర్లబడి మన భూమి మనం గుంజుకుందామా?" అన్న ధ్వని ఆ చూపులో భార్య అర్థం చేసికున్నది. "మా అవ్వగారి ఊరిల మా పెద్దనాయిన కొడుకులు గట్లనే అమ్మి మల్ల గుంజుకున్నరు.. గట్ల మనం కూడా చేస్తె ఎట్లుంది?" అని భార్య సలహా వ్యక్తంచేసింది. "రిజిస్ట్రేషన్ చేసినంక మనది మనకు ఎట్లవస్తదే.. వచ్చుడు రాకపోవుడు పక్కకు పెట్టుగని... మాదిగోనికి అమ్మిన భూమి మల్ల మర్లబడుతన్నం" అని తెలిస్తే అన్న గాల్లొచ్చి పానందీయరా?" అంటూ భయం వ్యక్తంచేసాడు.

ఇద్దరు అన్నంతిని బయటకు వచ్చి "సరేలే పట్నం బోదామా... అక్కడ ఎట్లనన్న బతకవచ్చు... అదీ కుదరకపోతె...ఇదే భూమి మనమే చేస్తే" సలహా ఇచ్చింది. మనమే ఆ భూమిలో పాలేరుగా పనిచేస్తామా అన్న ధ్వనితో చేసిన భార్య సల హాకు చిన్న రాజిరెడ్డి పటేల్ ఖంగుతిన్నడు. వాస్తవంగా రాజిరెడ్డి కూడా అదే ఆలోచిస్తున్నాడు. కాని చేస్తే ఎట్లననే మదనపడుతున్నరు.

"పదేండ్ల కిందనే ఊల్లో పటేండ్లు దొరలు అన్నలకు భయపడి హన్మకొండకు కరీంనగర్‌కు వెళ్ళిపోయి టెంట్‌హౌజ్‌లు, చికెన్ సెంటర్లు, మెస్‌లు పెట్టుకొని బాగా సంపాదించి ఇప్పుడు దానికి తోడు ప్లాట్ల బిజినెస్ చేస్తున్నరు... మనవేంవెా ఊల్లోనే కాలబడి అప్పులు చేసి ఉన్న భూమి అమ్ముకుంటిమి"... అంటూ గతాన్ని తవ్వుకున్నాడు... "అన్న గాల్ల భయంతోని మనం పట్నంబోయి బతుకదామంటే నీవే వద్దంటివి... ఇప్పుడు మాదిగోనికి జీతముందామా?... అని అంటున్నావు ఎట్ల నెగులుతునే నీతోటి?" అంటూ మొత్తం తప్పంతా భార్య మీదనే తోసేస్తున్నాడు రాజిరెడ్డి.

ఊళ్ళు ఇడిసినాల్లు దర్జాగా బతుకుతున్నరు. ఊళ్ళో ఉంటే మనకు గీసావు" వచ్చిందంటూ ఇద్దరూ మదనపడుతున్నారు. "రెడ్డి పుట్టుక పుట్ట చత్... మాదిగోనికి జీతం ఉండుడు... నీ అవ్వ!... నేనసలే ఉండ... అడక్కనన్న తింట... లేకుంటే ఇదే ఉండుడు ఏ కాపోనికన్న ఉంట... గని... ఎంకనికి అసలే ఉండ" అంటూ మంకుపెట్టినట్లు అన్నాడు రాజిరెడ్డి. "అడక్కతినుడేం గొప్పనుకున్నావా?... అవుగాని మన కులపోల్లు నిన్నెవలు జీతం ఉంచుకోవాలె... పెయ్యి వంగుద్దా? నీకు... జాం... మనిషివి కాదు... పని చేత గాక తిరుగుడు, ఊల్లో బాతఖాని తోనె గిట్లయ్యే మన బతుకులు" అంటూ భార్య కళ్ళనీళ్ళు తెచ్చుకుంది. "ఈ ముచ్చెట మా అవ్వగారికి తెలిస్తే ఎట్లుంటది పెద్దబిడ్డకు తెలిస్తే ఎట్లుంటది?" అంటూ కొంగుతో కండ్లు తుడ్చుకుంటుంది వజ్రవ్వ... "పట్నం పోదామనుకో ఏం పనిచేస్తాం ఏది చేసినా అందరికీ తెలుస్తది... చిన్నదేదన్నా దుకాణం పెడుదామన్నా లక్షరూపాయలు కావాలి" అని నిర్ణయించుకొని ఇదే ఊర్ల అదే పొలంల జీతం ఉంటానని లోపల అనుకున్నాడు. కాని బయటకు చెప్పేందుకు గూత రావడం లేదు.

** ** **

ఒకరోజు తెల్లవారుజామున చిన్న రాజిరెడ్డి మస్కట్ వెంకటయ్య ఇంటికి సైకిల్ మీద వెళ్ళాడు. వెంకటయ్య భార్య నర్సమ్మ ఆయన రాకను గమనించి... రాజయ్య పటేలు వస్తుండని వాకిట్ల గడ్డంచ వాల్చింది "కూసో పటేల"...

అంటుండగానే రాజి రెడ్డి సైకిల్ స్టాండ్ లేకుంటే వేపచెట్టుకు సైకిల్ ఒరిగించి వచ్చి గడ్డెంచలో కూర్చున్నాడు.

ఇంట్లో నుంచి "దండం పటేలా..." అంటూ వచ్చి పక్కనే పెద్ద రోలు బడ మీద కూర్చున్నాడు. అటుపక్కన పందిరి మొగురంకు ఆనుకొని నర్సమ్మ కూర్చుంది.

అప్పుడే నర్సమ్మ బిడ్డ శాంతను లేపి "బోల్లు బయటెయ్యి బిడ్డ!" అని చెప్పింది. వ్యవసాయం ముచ్చెట విందామని ముగ్గురు కూర్చున్నరు... ఎవలేం మాట్లడుతలేరు... వెంకటయ్య ఇంట్లో ట్యూబ్‌లైట్ వెలుతురుకు లోపల నేషనల్ ప్యానసోనిక్ టేప్ రికార్డర్, సోని టార్చిలైట్... గోడకు కెమెరా వేలాడి ఉన్నాయి. వాటిని చూడగానే లోపల రాజిరెడ్డి నాకన్న లెవ్వు గివన్ని అప్పుడు భూమి అమ్ముకున్నంకనన్న కొనుక్కోపోతిని అనుకుంటున్నడు.

"పటేల నన్ను పిలిస్తే నేను రాకపోదునా? మీరే ఎందుకు వచ్చింగ్రు"ని వెంకటయ్య ప్రేమగానే అంటున్నాడు. వెంకటయ్యకు రాజిరెడ్డి మీద ప్రేమ ఎందు కంటే తన భూమి కొనడం వల్లనే తాను బాగయినట్లు కృతజ్ఞతగా వ్యవహరిస్తున్నాడు.



బింకె పట్టి పోస్తుంటె కల్లు పుల్లగున్నది... వద్దు అన్నట్లు తల అడ్డంగా ఊపాడు... గిది కూడా మా పటేలు వలెన పులుపు పోలేదు... చింత చచ్చినా... దాని పులుపు సావులేదనే సామెత వెంకటయ్యకు గుర్తుకు వస్తుంది... పటేలు- జీతం- ఉండుడు- ఎట్ల? అనేదే సుడిలా మనస్సు లో తిరుగుతున్నది... బావమర్ది 'భయం'తో చింతలేదనుకున్నాడు... నిమ్మలం చేసికున్నడు...

"నేనే వచ్చిన్రా! ఏంలేదు!... ఇయ్యేడు జీతం పెట్టి ఎవుసం చేయించుకుంటనంటివి కదా!" మరో సారి అడిగిండు...

"ఔను పటేలా"...

"జీతం ఎవలినన్న మాట్లాడుకున్నవా?"...

"లేదు పటేలా"...

"మరి నేనే ఇదివరకు చేసినట్లే చేత్త పాలుకున్నట్లే జీతం ఉంట"నని రాజిరెడ్డి కిందికి మొకం చేసి అన్నడు.

"ఆ... పటేలు... మాకు... జీతం... చిత్రం" అని ముక్కుమీద వేళ్ళేసుకున్నరు ఇద్దరు.

ఇద్దరి పానం జల్లుమన్నది.

"అయ్యో పటేలును జీతం ఉంచుకునుడేంది? మనమే ఎనకట వాల్లకు జీతం ఉన్నం... ఇప్పుడు వాల్లు మనకు ఉంటారా?..." అని నర్సమ్మ లోలోపల అనుకుంటున్నది...

పటేలును జీతం ఉంచుకుంటె వాల్ల కులపోల్లు మనల్నేమంటరో?... ఎందో... అనే బెంగతోనే నర్సమ్మ కూర్చుంది...

కొంతసేపు అక్కడ నిశ్శబ్దం రాజ్యమేలింది...

పటేలు మాట తీసేసేటట్లు లేదు పటేలన్న గౌరవం...

ఆ భూమి మాకే అమ్మిండన్న భావం కలగల్సి ఉండటంతో "అంతా నీ ఇష్టం పటేలా" అని వెంకటయ్య అన్నాడు.

"మరి ఇచ్చి పుచ్చుకునుడు" అని రాజిరెడ్డి అనేసరికి "ఊల్లో ఉన్నట్లు పదమూడువేల జీతం, చెప్పులు, గొంగడి టార్చిలైట్ ఇస్తం పటేలా" అని వెంకటయ్య అన్నాడు.

"చెప్పులు గొంగడి గిట్ల నాకు వద్దు గని 14వేలు చేసికోరా ఎంకా?"... అన్నాడు రాజిరెడ్డి...

"నీకెరుక లేంది ఏమున్నది పటేలా... ఏం ఎల్లు తన్నయి నీళ్ళే లేకపాయె! పద్నాలుగు వేలు మా చేసికుంటంగని దొరసాని కూడా మన పొలంలకే కైకిలి రావాలి" అని షరతు విదించాడు.

అయితే తను జీతం ఉన్నట్లు ఎవరికీ తెలపవద్దని కూడా వెంకటయ్య వద్ద ఒప్పందం చేసికున్నాడు.

** ** **

ఎల్లం పున్నం నుంచి జీతం లెక్క కుదిరింది. పటేల్‌ను పనికి పురమాయించేందుకు వెంకటయ్య ఒరోజు తెల్లవారి రాజిరెడ్డిని లేపేందుకు ఆయనింటికి వెళ్ళాడు.

ఓ... పటేల... తెల్లారింది లేవయ్యా!! అయ్యో... పటేల జప్పున లే గింతసేపు పంటెట్ల"... అంటూ వాకిట్ల నిలబడి పిలుస్తున్నడు వెంకటయ్య.

తలుపు ఇంకా తెలుస్తలేరు అనుకుంటూ... "పెంట జారగొట్టాలె పటేలా... గా పొనుక అడక్కరాపో... నేను బండి సగబెడుత"నని ఆదేశిస్తున్నాడు వెంకటయ్య.

"ఆగురా ఎంకా... నీ అవ్వ! ఏడ తెల్లారిందిరా... ఇంక దొర్సాని లేవకనే పాయె"... అనుకుంటూ లేచి బయటకు వస్తున్నడు రాజిరెడ్డి.

"ఎంకటీ! నర్సి ఉన్నదా!" తీర్థం పోతననె గదా అని చేతుల చీపురు పట్టుకొని వాకిలి ఊడ్చేందుకు సిద్దమైన వజ్రవ్వ అన్నది.

"లేదు... దొర్సాని... గీ పెంట జారగొట్టినంక పోతునని నేనే ఆగబట్టిన"...

రాజిరెడ్డి ఎంకటి ఇద్దరు మాదిగ వాడలో నడుస్తున్నరు...

మద్యలో పెంట బండిలో పెట్టి పోసేందుకు ఉపయోగపడే పొనుక తీసికొని రాజిరెడ్డి నెత్తిల పెట్టి వెనుక బీడి కాల్చుకుంటు ఇద్దరు నడుస్తున్నరు...

** ** **

ఇంకా రెండు రోజుల్లో వెంకటయ్య విదేశాలకు పోయేందుకు తేది దగ్గరకు వచ్చింది. పక్క ఊరి నుంచి తన బావమర్దిని పిలిపించుకొని రాజిరెడ్డి పటేలు జీతం ఉండి వ్యవసాయం చేస్తున్న విషయం చెప్పి... నర్సక్క... పొలం జాగ్రత్త అని చెప్పసాగాడు.

"జీతం ఉన్న విషయం ఊల్లె తెల్వనియకుండ్రి" అని కూడా చెప్పి బామ్మర్ది కల్లుతాగడని ఇంటికి పొమ్మని తాళ్ళల్లకు ఒక్కడే వెళ్ళిండు వెంకటయ్య.

వనంలో ఎవరూ లేని జాగల ఒక్కడె కూర్చొని గౌడకు యాభైరూపాయల కల్లు తెమ్మని తెప్పించుకొని తన ఊరును... పొలాన్ని... భార్య పిల్లలను గుర్తు చేసికుంటున్నాడు వెంకటయ్య...

తాగుతూ తనలోనే మనస్సులో అనుకుంటున్నాడు "రాజయ్య పటేల్ పాలేరు పని చేసినా గానీ పటేల్‌గిరి పోతలేదు... ఎందిరా...? నర్సి... అనీ... ఎంకా... అని" అహంకార పిలుపులు అలాగే ఉన్నాయని అనుకొంటున్నాడు... ఈయన నేను పోయినంక నర్సమ్మనేమన్న తిప్పల పెడుతడా?... ఇప్పటికే ఊల్లో ఉన్న పటేండ్లంత మేం తెల్లబట్టలేసికున్నామని... భూమి కొనుక్కున్నామని అనుకుంటున్నారు... రాజయ్య పటేలు నాకు జీతం ఉన్న సంగతి ఊల్లె పటేండ్లకు ఎరుకే కాని తెల్వదన్నట్లు మెదులుతున్నరు... వాల్ల కులం ఇజ్జత్ పోతదని... మామీద కండ్లమంట తోనే ఉన్నరు... కాని ఏంచేయాలె నేను మల్ల పోకుంటె ఈ దరిద్రం పోదు... ఇక్కడేమన్న అయితె మా బామ్మర్దులున్నరు... అండ్ల ఒగనికి అన్నలతోని లింక్ ఉన్నది... ఎమన్న అయితె... అబ్బో... 'భయం లేదు' గుండె దిటవు చేసికున్నడు...

అయినా రాజిరెడ్డి పటేల్ కావురం మాటలు మాట్లాడుతడు.

"పుర్రెలపుట్టిన గుణం ఏం నాకినా పోదన్నట్లు' గట్లనే అరే...ఒరే...అంటాడు గాని గంత కర్కోటకుడైతె... కాదు..." అనుకున్నాడు. తెరలు తెరలుగా ఆలోచనలు వస్తున్నాయి... కల్లు సేవిస్తూనే ఉన్నాడు.

పొద్దుగూకల్లె పద్దది గౌడ తెచ్చిన కల్లు అయిపోయింది "వడకల్లు తెమ్మని" గౌడకు చెప్పాడు.

"లేదు లేదు ఇంక పారలేదు" అని చెప్పి "మరో చెట్టు కల్లు ఉన్నది చిన్న బింకి తేవన్నా!" అడిగిండు కొమురయ్యగౌడ్.

ఆ తెమ్మని అన్నట్టు తల ఊపాడు.

బింకె పట్టి పోస్తుంటె కల్లు పుల్లగున్నది... వద్దు అన్నట్లు తల అడ్డంగా ఊపాడు... గిది కూడా మా పటేలు వలెన పులుపు పోలేదు... చింత చచ్చినా... దాని పులుపు సావులేదనే సామెత వెంకటయ్యకు గుర్తుకు వస్తుంది... పటేలు- జీతం- ఉండుడు- ఎట్ల? అనేదే సుడిలా మనస్సు లో తిరుగుతున్నది... బావమర్ది 'భయం'తో చింతలేదనుకున్నాడు... నిమ్మలం చేసికున్నడు... తెల్లవారితె మస్కట్ ప్రయాణం...